# క్రీస్తు సంఘ ఉద్దీపన ప్రక్రియ (ఆపరేషన్ ఇక్లీజియా)

**Note** ☹ దయచేసి పూర్తిగా చదవండి

## దర్శనంబయలుపరచబడినతేదిః-19-08-2013

**దర్శనం** ః- నేను ఆగస్ట్ 19 వ తేది ,సోమవారం రోజున ఉదయకాలం
నిద్రనుండి లేస్తూండగా ఒక స్వరం వింటిని.

**వివరణ** ః- నేనాస్వరం వినినంతనే ఆత్మయందు ప్రభువు ఈ 2013 ముగింపులో గా ఒక గొప్ప కార్యం తలపెట్టబోతున్నాడని బలంగా అనిపించింది. వెంటనే మేము ప్రార్థించుచుండగా ఆ స్వరం నాకు

**యెహెజ్కేలు 3 ః 16 నుండి 19 వచనములు సూచించినది**

**Eze 3:16-19**

**16 :-** ఆ యేడు దినములు జరిగిన తరువాత యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను

**17 :-** నరపుత్రుడా, ఇశ్రాయేలీయులకు కావలిగా నేను నిన్ను నియమించియున్నాను, కాబట్టి నీవు నా నోటిమాట ఆలకించి నేను చెప్పినదానినిబట్టి వారిని హెచ్చరిక చేయుము.

**18 :-** అవశ్యముగా నీవు మరణ మవుదువని నేను దుర్మార్గుని గూర్చి ఆజ్ఞ ఇయ్యగా నీవు అతనిని హెచ్చరిక చేయకయు, అతడు జీవించునట్లు తన దుర్మార్గతను విడిచి పెట్టవలెనని వానిని హెచ్చరిక చేయకయు నుండినయెడల ఆ దుర్మార్గుడు తాను చేసిన దోషమునుబట్టి మరణమవును గాని అతని రక్తమునకు నిన్ను ఉత్తరవాదిగా ఎంచుదును

**19 :-** అయితే నీవు దుర్మార్గుని హెచ్చరిక చేయగా అతడు తన దుర్మార్గతనుండి దుష్క్రియలనుండియు మరలనియెడల అతడు తన దోషమునుబట్టి మరణమవును గాని నీవు (ఆత్మను) తప్పించుకొందువు.

అంతేగాక ఒక **ఆచరణ ప్రణాళికను** (Master Action Plan) కూడా సూచించాడు.

## దర్శనం ః- యేసు క్రీస్తు సంఘ పునరుద్ధరణ

**అ.కా 2 ః 42-47 వచనాలను సూచించాడు.**

**Act 2:42-47**

**42 :-** వీరు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును,
ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి.

**43 :-** అప్పుడు ప్రతివానికిని భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచక
క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను.

44 :- విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి.

45 :- ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి.

46 :- మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు
ఇంటింటరొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు,ప్రజలందరివలన దయపొందినవారై

47 :- ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి.
మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము చేర్చుచుండెను.

## ప్రభువు మళ్ళీ కీర్తనలు 32 ః 8 ని సూచించాడు

**Psa 32:8**:- నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గ మును నీకు బోధించెదను
నీమీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను

ప్రభువిచ్చిన నామము :--

## క్రీస్తు సంఘ ఉద్ధీపన ప్రక్రియ (ఆపరేషన్ ఇక్లీజియా)

లక్ష్యం ః- ప్రస్తుత సంఘాన్ని(Church) తన వాస్తవ స్థితికి
మరియు ఆత్మీయ ప్రేమలోనికి తిరిగి తెచ్చుట

### పద్ధతులు ః-

1. దేవుడిచ్చిన ఆత్మవర ము లలో విశ్వాసులను బలపరచి వారిని సువార్తీకులుగా తీర్చిదిద్దుట

2. అన్ని సంఘాలలో (churches) గిఫ్ట్ స్కూల్స్ ప్రారంభించుట,
ప్రార ంభించి విశ్వాసులలో దాగిఉన్న పరిశుద్ధాత్మ వరాలని గుర్తించి,
వారికి తగు శిక్షణను అభిషేకాన్నిచ్చి వారు పనిచేయు స్థలాల్లో పరిచర్యను చేయువారిగా పంపుట.

3. అందుకుగాను చర్చ్ లకున్న వనరులు,వసతులను ఉపయోగించుకొనుటకు ప్రేరేపించుట
(వనరులనగా ః- భవనసముదాయము,ఆదాయము,ఆయా పరిశుద్ధాత్మ వరాలు కలిగిన వ్యక్తులు,మొదలగువారు.)
(సంఘమనగా ః- క్రమానుగత శ్రేణి లో వ్యక్తుల హోదాలు లేక భవన సముదాయము కాదు. విశ్వాసులు మాత్రమే. పరిచారకులు, సంఘపెద్దలు,
బిషప్ లు, డీకనులు, ప్రవచకులు, సువార్తీకులు మరియు సంఘసభ్యులు అందరూ విశ్వాసులే.)
యేసు క్రీస్తు నిరక్ష రాస్యులైన తన శిష్యులకు 3 ఏండ్లు తర్ఫీదునిచ్చి తన సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. యేసు తను తన తండ్రి ద్వారా పొందిన అధికారమును తన శిష్యులకు సంపూర్ణంగా ఇచ్చాడు.ఒక పరిచారకుడు తన సంఘంలోని విశ్వాసులకు తర్ఫీదునిచ్చి పరిచారకునిగా సిద్ధంచేయడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు కావాలి? గరిష్టంగా 6నెలల నుండి 12 నెలలవరకు సరిపోతుంది.

4. ప్రతి విశ్వాసి దేవునితో నే ప్రత్యక్ష సంబంధం కలిగియుండు లాగున సహాయ పడుట.

5.ఏకమనసు కలిగిన విశ్వాసులు చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి సంఘారాధనలు నిర్వహించుట.

అక్రమాలను సరిచేయువారెవరు లేరా? నా దృష్టిలో ఎవరూ లేకుంటే నా సంఘ పునరుద్ధీపన ప్రక్రియను అన్యులకు అప్పగించెదను. సంఘ పునరుద్ధీపనలో వారు సమ్మెటలుగా గొడ్డండ్లుగా ఉపకరిస్తారు .
దర్శనంలో నేను , ఒక పరిచారకునికి మరో వ్యక్తి ఒక పేప రును ఇస్తూ, సంఘాలలో దీనిని అమలు చేయుటకు నిర్ద్యేశించుచున్నాము, అని అనెను.

ఆ పరిచారకుడు ఏ విధంగా? అని అడిగెను. ఆచారానుసార సాంగ్య వ్యవహారములనుండి సంఘాన్ని మేల్కొలిపి, ఉద్దీపన చర్యలు చేపట్టుము. దానికి సంబంధించిన విషయములు అన్నియు మీకు తెలియజేయుటకే నేను వచ్చియున్నాను అనెను.

ఈ రోజు చర్చ్ లు వ్యవహరిస్తున్న తీరు ను గురించి ప్రతిచోట విశ్వాసులు అసంతృప్తితో ఉన్నారు. సంఘాలు తమను తాము ఈ క్రింది విషయాలలో పునఃపరిశీలించుకోవాలి.

1. ఆత్మఫలాలు శూన్యం. దేవునితో వక్తిగత సహవాస లేమి వల్ల ఈనాటిసంఘాలు మోడుబారాయి. పరిచారకులు కొందరు తమను యేసుక్రీస్తు కంటే అధికంగా విశ్వాసుల మధ్యలో పోల్చుకుంటున్నారు.

2. ఆత్మవరాలను వినియోగించుకోవడానికి శిక్షణ లేదు.

మార్కు 16 :15-17వచనాలు ఒక విశ్వాసిలో ఉండే

5 సూచక క్రియలను ఉటంకిస్తున్నాయి. అవి

Mar 16:15-18

(15) మరియు -మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.

(16) నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును.

(17) నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు, క్రొత్తభాషలు మాటలాడుదురు,

(18) పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

ఈ 5 సూచక క్రియలను మీరు ఎంతమంది విశ్వాసులలో గమనించి, గుర్తించారు?

3. ఇప్పటికే భారత దేశంలో సువార్తను ప్రకటించడానికి 2013 వసంతాలు ఇవ్వబడ్డాయి. ఇంకా ఎన్ని సంవత్సరాలు కావాలి సువార్తీకరించడానికి?

4. మీ రేదైతే చేస్తున్నారో అందుకు ఒక నిర్ణీత ప్రణాళికంటూ ఉందా? ఉదా:- భారత దేశంలో ఏడు లక్షల గ్రామాలున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లో...గ్రామాల.... కంటే ఎక్కువగానే క్రైస్తవ సంఘాలున్నాయి.గణాంకాలు గమనిస్తే, భారత దేశంలో చర్చ్ ల సంఖ్య గ్రామాలను అధిగ మించింది. నిర్ణీత ప్రణాళికంటూ ఉంటే ఒక మాసంలోనే భారతీయ చర్చ్ ప్రతీ గ్రామానికి వెళ్ళగలదు. ప్రతి చర్చ్ కి అందులో బాధ్యత ఇవ్వాలి లేదా తీసుకోవాలి.ఉందికూడా. ఈ విధంగా మీరేందుకు ప్రణాళికా వ్యూహాలను రచించి కార్యరూపంలో పెట్టరు? పెద్దలారా ఇప్పటికే చాలా ఆలస్య మైనది. కావున మీరందరూ కూడి,కూర్చొని సమాలోచన చేయనట్లైతే ఆ పనిని మేమే చేపడతాం.

5. ఎ . 2013 సంవత్సరాలు పూర్తి గావస్తున్నాఇప్పటికీ ప్రభువు అప్పగించిన గొప్ప ఏర్పాటు కల్గిన మహా రక్షణ భాగ్యం గురించి ప్రపంచంలోని 25 శాతంగా ఉన్న12000 జన పదాలకు సువార్త వినే అవకాశమే లభించలేదు.

బి. స్పందించే అవకాశం ఉన్నప్పటికీ 2000 ల భాషలు మాట్లాడే జన సమూహాలకు వారి భాషలో సువార్తే లేదు .

సి. ప్రపంచంలో ఒక మిలియన్ గ్రామాలకు/కాలనీలకు ఇప్పటికీ ప్రార్థనా మందిరాలే లేవు.

డి. కాని ప్రపంచ వ్యాప్తంగా 2.3 బిలియన్లకు మించి క్రైస్తవులు, 5 మిలియన్లకు మించి చర్చ్ లు , 43000 వేల శాఖలు, మరియు 12 మిలియన్ల క్రైస్తవ పని వారున్నారు. ఇంత ఆశ్చర్యం గొలిపే వనరులున్నా ఇప్పటికీ ప్రపంచ మానవాళికంతటికీ సువార్త సేవ అందకుండా ఎందుకుంది? (Source : www..issacharinitiative.org )

కావున మన కోసం ప్రాణాలర్పించిన యేసయ్యను మనం నిజంగా ప్రేమిస్తే, ఇప్పటికైనా ఆ ప్రభువు యొక్క సంకల్పాన్ని సాధించుటలో నడుం బిగిద్దామా?

ఇ. భారతదేశంలో "మోడల్ చర్చి" ద్వారా సువార్తీకరణ చేయగల్గితే భారత క్రైస్తవ సంఘం ప్రపంచ క్రైస్తవ్యాన్నే కదిలించి వేయ గలదు.

6. భారత దేశం అతి శ్రమల కాలాన్ని అధిగమించాలంటే , భారతీయ క్రైస్తవ సంఘం ఐక్యంగా నిలిచి వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలి.

7.ప్రస్తుతం సంఘాలలో అనేకమంది విశ్వాసుల యొక్క పరిశుద్ధాత్మ వరాలు వృథా అవుతున్నాయి. అవి గుర్తించ బడటంలేదు. ఇకనైనా గుర్తించడం ప్రారభించండి.

1. స్వస్థతావరం గల వారిని / Healers
2. విడుదలచేయగల వారిని /Deliverers
3. బోధకులను / pasters
4. సలహాలు సూచించు వారిని / Counsellors
5. పాలకులను / Administraters
6. రచయితలను /Writers
7. సంగీత కారులను / Composers of Music
8. ఉపాధ్యాయులను / Teachers
9. సువార్తీకులను / Evangelists లను ఈ క్రింది విధముగా

హైందవులలో సువార్తీకరించు వారిని
మహ్మదీయులలో ,,
ఆయా తెగలలో
ఉత్తర భారత దేశంలో ,,
ఆదిమ వాసులయందు ,,
జిప్సీలమధ్య ,,
మధ్యపానీయుల మధ్య ,,
మాదకద్రవ్యాలకు అలవడిన వారి మధ్య ,,
ఏయిడ్స్ రోగుల మధ్య సువార్తీకరించు వారిని
అనారోగ్యుల మధ్య ,,
అనాధలు మరియు అభాగ్యుల మధ్య ,,
వయోవృద్ధులు మొదలగు వారి మధ్య సువార్తీకరించు వారిని చర్చ్ లందు ఈ రకమైన ఆత్మవరాలు కలిగిన వారిని మరియు చర,స్థిరాస్తుల గణాంకాలను గుర్తించండి.

1. ఒక మాసం లోపే ప్రతి చర్చ్ లో మీరు లేదా మీపాస్టర్ తో సంప్రతించిన పిదప 30 దినములలో గిఫ్ట్ స్కూల్స్ ప్రారంభించాలి.

తరగతులు క్రింది మాదిరిగా ప్లాన్ చేయాలి .

| క్ర.సంఖ్య | గిఫ్ట్ స్కూల్స్ సంఖ్య | విశ్వాసుల సంఖ్య |
|---|---|---|
| 1 | 5 | 100 లోపు |
| 2 | 10 | 101నుండి 200 వరకు |
| 3 | 15 | 201 నుండి 300 వరకు |
| 4 | 20 | 301 నుండి 400 వరకు |
| 5 | 25 | 401 నుండి 500 వరకు |

పాఠశాల ప్రారభించ తలచిన వారు మాదిరి సంఘాన్ని
( Model Church)అనుసరించాలి. పాఠశాలలు సరిగా ప్రారంభిస్తున్నారా
లేదా అని పర్యవేక్షించుటకు   ఒక దళాన్ని(squad)  ఏర్పాటు చేయాలి.

8. నూతన నిబంధనలో ఇతర మధ్య వర్తులకు తావు లేదు. కేవలం యేసు క్రీస్తు మాత్రమే మధ్యవర్తి. ప్రతి విశ్వాసి రాజ వంశ యాజకత్వానికి చెందిన వాడే. మరి మీరెందుకు సాధన చేయరు?

ఇప్పటికీ మీరు ఉదాః-రోమన్ కథోలిక్ చర్చ్ మరియు ప్రొటెస్టెంట్ చర్చెస్ మొదలగు సంఘాలలో ఉన్న క్రమానుగత శ్రేణి (Hierarchial system) విధానాన్నే పాటిస్తున్నారు. ఆ సంఘాలు పరిశుద్ధాత్మ దేవుడు విశ్వాసుల ద్వారా కూడా తన కార్యాలను నెరవేరుస్తారని ఒప్పుకోవు, విశ్వసించవు.

విశ్వాసులకు కూడా ప్రభు ఇచ్చిన అధికారాన్ని సంఘాలు(churches) గుర్తించి, సాధనచేయకపోవడంవల్ల ఈనాడు చర్చ్ లు నిర్జీవ దశకు చేరుకున్నాయి.

చర్చ్ లు విశ్వాసులను గిఫ్ట్ స్కూల్స్ కు అనుమతించి, వారిని అభిషేకించి గిఫ్ట్స్ ను వారు ఉపయోగించునట్లు సాధన చేయనిచో లెక్కఅప్పగించాల్సి ఉంటుంది. ఒక దినాన ఆ అవాంచనీయ ఫలితాల్ని అనుభ వించాల్సి ఉంటుంది . కావున మిమ్ములను (churches) సరి చేసుకొనండి.

9. గత 2013 సంవత్సరాలనుండి ఈ భూగోళంపై దైవ రాజ్య స్థాపనలో జరిగిన నష్టాన్ని గణించండి. ఒకవేళ ఈ వ్యవస్థీకృత సంఘాలు సహకరిస్తే, విశ్వాసులకు దేవునితో ప్రత్యక్ష సంబంధం విషయంలో సాధన చేయగల్గితే పదింతలు లేదా వారి పరిచారకుల కంటే అధికంగా దైవ రాజ్య విస్తరణలో కార్యోన్ముఖులవగలరు, అయ్యేవారు. కాని విశ్వాసులను వారి వారి చర్చ్ లకు నిబద్ధులను చేయడంవల్ల మరియు అనుమతించక పోవడంవల్ల దైవ రాజ్య విస్తరణలో వారి పాత్ర నిరుపయోగమై, స్థబ్దులౌతున్నారు.

10. గత 2013 సంవత్సరాల నుండి ఈ వ్యవస్థీకృత సంఘాలు దేవునితోను మరియు దేవుని ప్రణాళికతోను పోరాడుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు ప్రతి శతాబ్ధంలో, కొన్ని నిర్ధిష్ట సమయాలలో ఆ దేవుడు ప్రవక్తల ద్వారా తన ప్రణాళికను, ఉద్దేశ్యాలను బయలు పరుస్తూనే, పాపం గురించి, పాప పశ్ఛత్తాపం మరియు సంఘ పునరుద్ధీపన గురించి హెచ్చరిస్తూనే ఉన్నాడు. చర్చ్ ,తను ఏ ఉనికికి కారణమైందో,దాని ఉద్ధేశ్యాలేంటో వానిని ఈ భూమి పై ఎప్పుడూ నెరవేర్చలేదు. ఫ లితం? క్రమశిక్షణా రాహిత్యం,గొడవలు,క్రమ రాహిత్యం, పోటీలు, వివాదాలు, చీలికలు, కోర్టు కేసులు..ఇవే కాక ఇంకా ఏంలేవు ఈనాటి సంఘాలలో?

రోమీ . 1 ః 28 లో చెప్పబడిన దో షములన్నీ క్రైస్తవులలో ఈనాడు గమనించవచ్చు.

**Rom 1:28 మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను.**

నిజమైన దైవ సన్నిధి మరియు దైవ కార్యాలు ఈ నాటి ఆదివారపు ఆరాధనలలో కనిపించవు. ప్రార్థనా పూజలు అనేవి కేవలం ఆచారవ్యవహారాలుగా క్రమంతప్పకుండా జరిగే తంతు లాగా మారాయి.

పశ్చిమ దేశాలలో చర్చ్ భవనాలను బార్లకొరకు, ముస్లీం ప్రార్థనా మందిరాల కొరకు, పాఠశాలలు మరియు ప్రభుత్వ సంస్థల కొరకు అ మ్మివేయబడ్డాయి.ఇవన్నీ మన ముందే జరుగుతున్నా భారతీయ క్రైస్థవ సంఘం (చర్చ్) కూడా వాటినే అనుకరిస్తుంది.

# హెచ్చరిక!

సంఘ పెద్దలు, నాయకులు పై విధానాలకు స్వస్తి చెప్పకుంటే దేవుడు భారతీయక్రైస్థవసంఘాన్ని(చర్చ్) అన్యులకు(gentiles) అప్పగించనున్నాడు.

# ఇది తుది హెచ్చరిక !

గత కొన్ని సంవత్సరాలుగా సంఘాల నడవడిక, వాటిని నడిపిస్తున్న తీరు పట్ల దేవుడు హెచ్చరికలతో కూడిన సూచనలు చేస్తూనే ఉన్నాడు. ఆ సూచనలకు, విధానాలకు కట్టుబడకుంటే బయటికి గెంటివేస్తానంటున్నాడు.

సందేశం ఇదే! !!!!!!!!!!!! ఇక సమయం లేదు, కావున మిమ్మల్ని

ఆ యేసు క్రీస్తు యొక్క కరుణామయ ప్రేమతో విన్నవించు కొనుట ఏమనగా!

ఈ క్రింది వానిని వెంటనే మీ మీ సంఘాలలో అమలు చేయండి, నిర్వహించండి. తగిన తర్ఫీదు నివ్వండి.

2. నిర్ణీత సమయంలో ఈ తర్ఫీదును ముగించి ప్రవక్తలుగా, సువార్తీకులుగా, పాస్టర్స్ గా, కౌన్సిలర్స్ గా, పాలకులుగా , ఆరాధికులుగా (worshipers) దేవుడు వారికిచ్చిన ఆత్మ వరాల చొప్పున వారిని అభిషేకించండి.

3. గ్రాడ్యుయేషన్ రోజును నిర్ణయించి, ఆ రోజున ఆ యా అత్మ వరాల విషయంలో అభిషేకం పొందిన వారి జాబితాను ప్రతి సంఘం, ప్రతి సంవత్సరం ప్రచురించాలి. ఈ పనిని క్రమంగా జరిపించండి. (3 నెలలు/6 నెలలు/12 నెలలు). ప్రతి విశ్వాసికి తన గిఫ్ట్ ననుసరించి ఆ గిఫ్ట్ విషయంలో తర్ఫీదునివ్వాలి. ప్రతి చర్చ్ నందు ఈ ప్రక్రియ ప్రాధమికం కావాలి.

4. 2014 కు ముందే అనగా 2013 డిసెంబర్ 31 లోపే గిఫ్ట్ స్కూల్స్ ప్రారభించాలి.

5. చర్చ్ లు పాస్టర్ కేంద్రీకృతమై కాకుండా, విశ్వాసులే కేంద్రీకృతంగా ఉండాలి.

చర్చ్ అభివృద్ధిని భవనాలు, సదుపాయాలు, పదవవంతు ఆదాయం, పాస్టార్ గార్కి ఉన్న ఆత్మీయ వరాలు లేదా చర్చ్ సభ్యుల సంఖ్య పై అంచనా వేయకూడదు. కాని ఆ చర్చికి సబంధించిన ఎంత మంది విశ్వాసులు ఆత్మీయవరాలలో తర్ఫీదు పొంది, వాటిని సాధన చేస్తున్నారనే విషయాన్ని బట్టి అంచనా వేయాలి.

6. మీచర్చ్ ఈ శిక్షణాకార్యక్రమాన్ని వెంటనే ,10 రోజులలో ప్రారంభ చర్యలు చేపట్టాలి. మరియు 90 రోజుల లోపు పూర్తి చేయాలి. వినాశనం రాక మునుపే మీరు తగు చర్యలు చేపట్టండి. మీచర్చే మీ దేశ వినాశనానికి కారకం కారాదు.

7.ఈ కార్య క్రమం చేపట్టుటకు ఆలస్యం గాని, అలస్యంగాని చేసినా ఆ దేవుడే మీచర్చ్ విశ్వాసుల్ని మీ పై వ్యతిరేకతకు పురిగొల్పుతాడు. ఎందుకంటే ఇది ఆ దేవుని ప్రణాళిక కావున. లెమ్ము! సంఘాన్ని పునరుద్ధీపింప చేయుము. కూలిన గోడలను పునర్నిర్మించుము. అన్యులు వచ్చి పరిశుద్ధ స్థలాలను వినాశనం గావించకముందే !ఇకనైనా మనల్ని మనం సరిచేసుకుందాం!.

8. నిర్ణీత సమయంలో ఈ పథకం అభివృద్ధిని సమీక్షించి, మూల్యాంకనం చేయడానికి దేవుడు ఒక స్క్వాడ్ ను లేవనెత్త బోతున్నాడు.

27-08-2013

పై విషయాలు చిత్తు ప్రతిపై వ్రాసిన తరువాత,నేను ప్రభువును విచారించగా ఈ క్రింది వాక్యములు ఇచ్చినారు.

**Jer 48:14-16**

**(14) మేము బలాఢ్యులమనియు యుద్ధశూరులమనియు మీరెట్లు చెప్పుకొందురు?**

**(15) మోయాబు పాడైపోవుచున్నది శత్రువులు దాని పట్టణములలో చొరబడుచున్నారు వారి యౌవనులలో శ్రేష్ఠులు వధకు పోవుచున్నారు సైన్యములకధిపతియగు యెహోవా అను పేరుగల రాజు సెలవిచ్చినమాట యిదే.**

**(16)మోయాబునకు సమూలనాశనము సమీపించుచున్నది దానికి సంభవించు దుఃఖము త్వరపడి వచ్చుచున్నది.**

**Jer 49:14**

**(14) యెహోవా యొద్దనుండి నాకు వర్త మానము వచ్చెను; జనముల యొద్దకు దూత పంపబడి యున్నాడు, కూడికొని ఆమెమీదికి రండి యుద్ధమునకు లేచి రండి.**

**Jer 49:10**

**(10) నేను ఏశావును దిగంబరినిగా చేయు చున్నాను, అతడు దాగియుండకుండునట్లు నేనతని మరుగు స్థలమును బయలుపరచుచున్నాను, అతని సంతానమును అతని స్వజాతివారును అతని పొరుగువారును నాశన మగు చున్నారు, అతడును లేకపోవును.**

**Jer 49:2**

**(2)కాగాయెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడురాగల దినములలో నేను అమ్మోనీయుల పట్టణమగు రబ్బా మీదికి వచ్చు యుద్ధము యొక్క ధ్వని వినబడజేసెదను; అది పాడుదిబ్బయగును, దాని ఉపపురములు అగ్నిచేత కాల్చబడును, దాని వారసులకు ఇశ్రాయేలీయులు వారసులగుదురని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**పై విదంగా నేను రాస్తూన్నపుడు, దేవుడు నాకు కేరళకు చెందిన ఒక టీమ్‌ను గుర్తు చేసారు.వారి ద్వారా ఈ హెచ్చరిక కేరళ రాష్ట్ర సంఘ (చర్చ్) మంతా చేరుకోవాలని, అలాగే ఆంధ్ర ప్రదేశ్ కూడా.**

**Jer 49:20-22**

**20 :- ఎదోమునుగూర్చి యెహోవా చేసిన ఆలోచన వినుడి. తేమాను నివాసులనుగూర్చి ఆయన ఉద్దేశించినదాని వినుడి. నిశ్చయముగా మందలో అల్పులైన వారిని శత్రువులు లాగుదురు, నిశ్చయముగా వారి నివాస స్థలము వారినిబట్టి ఆశ్చర్యపడును.**

**21 :- వారు పడిపోగా అఖండమైన ధ్వని పుట్టెను; భూమి దానికి దద్దరిల్లుచున్నది, అంగలార్పు ఘోషయు ఎఱ్ఱసముద్రము దనుక వినబడెను.**

**22 :- శత్రువు పక్షిరాజువలె లేచి యెగిరి బొస్రామీద పడవలె నని తన రెక్కలు విప్పుకొనుచున్నాడు; ఆ దినమున ఎదోము బలాఢ్యుల హృదయములు ప్రసవించు స్త్రీ హృదయమువలె ఉండును.**

**Jer 49:31**

**31 :- మీరు లేచి ఒంటరిగా నివసించుచు గుమ్మములు పెట్టకయు గడియలు అమర్చకయు నిశ్చింతగాను క్షేమముగాను నివసించు జనముమీద పడుడి.**

**Jer 50:6**

6 :- నా ప్రజలు త్రోవతప్పిన గొఱ్ఱెలుగా ఉన్నారు వారి కాపరులు కొండలమీదికి వారిని తోలుకొని పోయి వారిని త్రోవ తప్పించిరి జనులు కొండకొండకు వెళ్లుచు తాము దిగవలసిన చోటు మరచిపోయిరి.

**Jer 50:4-5**

4 :- ఆ కాలమున ఆనాటికి ఇశ్రాయేలువారును యూదా వారును కూడి వచ్చెదరు ఏడ్చుచు సాగుచు తమ దేవుడైన యెహోవాయొద్ద విచారించుటకై వచ్చెదరు

5 :- ఎన్నటికిని మరువబడని నిత్యనిబంధన చేసికొని యెహోవాను కలిసికొందము రండని చెప్పుకొనుచు సీయోనుతట్టు అభిముఖులై ఆచ్చటికి వెళ్లు మార్గము ఏదని అడుగుచు వచ్చెదరు ఇదే యెహోవా వాక్కు.

**Jer 50:23-25**

23 :- సర్వభూమిని కొట్టుచున్న సమ్మెట తెగి బొత్తిగా విరుగ గొట్టబడెను అన్యజనులలో బబులోను బొత్తిగా పాడైపోయెను.

24 :- బబులోనూ, నిన్ను పట్టుకొనుటకై బోను పెట్టి యున్నాను తెలియకయే నీవు పట్టబడియున్నావు యెహోవాతో నీవు యుద్ధముచేయ బూనుకొంటివి నీవు చిక్కుపడి పట్టబడియున్నావు.

25 :- కల్దీయులదేశములో ప్రభువును సైన్యములకధిపతియు నగు యెహోవాకు పనియున్నది యెహోవా తన ఆయుధశాలను తెరచి కోపముతీర్చు తన ఆయుధములను వెలుపలికి తెచ్చు చున్నాడు.

ధన్యవాదములు
దేవుని పరిచర్యలో
సిస్టర్ ఆంజలికా టీమ్, ఎ.జె

మా అడ్రస్
ఆర్మి అఫ్ జీసస్,
షెకీనా సెంటర్, జాకబ్ గార్డెన్స్,
కిల్ పడప్పై, కంచీపురం - 601301,
చెన్నై, త□ళనాడు, ఇండియా.
సంప్ర తించుటకు :9444906221/9444023245/044-654324.
Email id:-amyjesus@sify.com